THE ANDHRA PATRIKA MADRAS

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0-8-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 53 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO. శుక్రవారం 25-5-1951 వెల 1 అణా.

పర్షియా - బ్రిటన్ తగాదాలో భారతదేశం మధ్యవర్తిత్వం వహించాలనే సూచన

పారిశ్రామికోత్పత్తిలో యజమాని - కార్మికసహకారం

పారిశ్రామిక వివాదాలసత్వరపరిష్కారం

పరిశ్రమల అభివృద్ధి కమిటీ ఆమోదం

న్యూఢిల్లీ, మే 24: పారిశ్రామికోత్పత్తి లోపం కార్మికులు, యజమానులు ఇంకా యెక్కువగా సహకరించాలనీ, పారిశ్రామిక వివాదాలు త్వరలో పరిష్కారం కావాలనీ పరిశ్రమల అభివృద్ధికై ఏర్పాటుచేయబడిన ఉన్నతాధికార కమిటీలో నేడు ఆమోదించబడినది. కమిటీ జరుపుతున్న 3 రోజుల సమావేశం నేడే పూర్తి అయినది.

సమావేశానికి ప్రముఖ పారిశ్రామికులు, వివిధ కార్మిక సంస్థల ప్రతినిధులు విచ్చేశారు. బొంబాయి కార్మిక మంత్రి గుల్జారీలాల్ నందాగారు అధ్యక్షతవహించారు.

"దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే రీతిగా పరిశ్రమలలో కార్మిక వ్యవస్థలో భాగస్వాములవలె కార్మిక యజమాని సంబంధాలు ఉండవలెను. పోటీ వ్యాపారం, గుత్తవ్యాపారం, వ్యక్తిగత లాభం మొదలైన వాటిమీద ఆధారపడిన ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో, కార్మికులకు తమ పరిస్థితులను అభివృద్ధి చేసుకొనటానికి శాంతియుత పద్ధతులు తీసుకునే హక్కు లేదనటానికి వీలులేదు. కార్మికులకు సమష్టి రాయబారాల హక్కు, సంఘాలను ఎర్పాటుచేసుకునే హక్కు ప్రాథమిక హక్కులని సంపూర్ణంగా గుర్తించటం అవసరం. కార్మికోద్యమాలను సహించుటయే తమవైఖరి అన్న అభిప్రాయాన్ని యజమానులు మార్చుకుని, పారిశ్రామిక వ్యవస్థలో అవిచ్ఛిన్నపరిణామ భాగంగా పొందించ మివ్వవలెను. కార్మిక యజమాని సంబంధాలకు సమష్టి రాయబారాల హక్కు, కార్మికసంఘాలహక్కు మూల సూత్రాలుగా గుర్తించవలెను." అని ఆకమిటీ కార్మిక సంబంధాలమీద గుల్జారీలాల్ నందాగారు ప్రతిపాదించిన నివేదికమీద చర్చిస్తూ తీర్మానించినది.

కమిటీ చర్చలో ఈకింది అంశాలు స్పష్టం చేయబడినవి:

(1) కార్మిక యజమాని సంబంధాలు కేవలం వారిమాత్రమే సంబంధించినవికావు. పారిశ్రామిక శాంతిమీదనే దేశ ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉన్నది. కనుక అవాంతర సమయాల్లో ఆసమస్యలను ప్రత్యేకంగా పరిగణించవలెను. ఆ పరిగణనలో ప్రధానోద్దేశ్యం అన్ని పక్షాలకూ న్యాయం కలగ చేయటమే.

(2) పరిశ్రమలలో అవసరమయిన కష్ట నిష్ఠురాలను తొలగించటం అత్యవసరం. కాబట్టి ఉభయపక్షాల హక్కులనూ, బాధ్యతలనూ నిర్వచిస్తూ ఒక నియమావళిని తయారు చేయవలెను. దీనిని అవసరమయితే త్రైపక్షక వ్యవస్థలతో సంప్రదించి సవరించ వచ్చును.

(3) వివాదాలను సామరస్యంగా పరిష్కరించుట కుదరకపోతే న్యాయంగా పరిష్కరించటానికి యేర్పాటుచేయవలెను.

(4) కార్మికుల ఆరోగ్యపరిస్థితులు, ఉద్యోగపరిస్థితులు, ప్రమాదరక్షణ మొదలైన వ్యవహారాలమీద వచ్చిన ఫిర్యాదులను న్యాయస్థానాలు గుర్తించి పరిష్కరించవలెను. జీతాలు, పనిగంటలు, పని క్రమబద్ధం చేయటం మొదలైన అంశాలమీద వచ్చిన వివాదాలను వీలైనంతవరకూ సామరస్యంగా పరిష్కరించుకోవలెను.

(5) పారిశ్రామిక తగాదాలలో పరిష్కారసంస్థలు, పారిశ్రామిక న్యాయస్థానాలు తమ పనిని సంతృప్తికరంగా నెరవేర్చలేక పోతున్నవి. వాటి పద్ధతి పారిశ్రామిక శాంతికి ఉపయోగకరంగా ఉండటంలేదు. వీలైనంతత్వరలో అన్ని పక్షాలకూ న్యాయం కలిగించేట్లుగా ఆసంస్థలను సెలకోల్పవలెను.

(6) పై ఆశయాలను సాధించే నిమిత్తం న్యాయసంబంధ లాంఛనాలను తగ్గించి, అన్ని విషయాలను పరిగణించటం, అతి ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప పారిశ్రామిక న్యాయస్థానపుతీర్పులమీద అపీలు అవకాశం లేకుండా చేయటం, తీర్పులను తక్షణ అమలు జరిపే అధికారాలను అవి కలిగి ఉండటం అవసరం.

లండన్ వదంతులపై బ్రిటిష్ విదేశాంగశాఖాధికారి వివరణ

పర్షియానుండి బ్రిటిష్ పౌరులను ఖాళీ చేయడానికి సన్నాహాలు

లండన్, మే 24: ఇరాన్ పెట్రోలు సమస్యగురించి బ్రిటిష్ ప్రభుత్వం భారత ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ అధికారులు గతరాత్రి ధ్రువపరిచారు. పెట్రోలు గనులను జాతీయం చేయటం విషయమై తనకు ఇరాన్‌కు వచ్చిన వివాదంలో మధ్యవర్తిత్వం నెరపవలసిందిగా భారత ప్రభుత్వానికి బ్రిటన్ విజ్ఞప్తి చేయబోతున్నట్లు ఈ మధ్య వదంతులు బయలుదేరినైనగాని విదేశాంగ కార్యాలయాధికారులు వాటి నిజానిజాలను వెల్లడించ నిరాకరించారు. బహుశా ఈ వదంతులు నిజమై ఉండవనీ ఈ సమస్యవల్ల భారతదేశం వైఖరి ఏమిటో తెలుసుకోవాలని మాత్రమే బ్రిటన్ ఉద్దేశ్యమై ఉంటుందనీ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

బాజ్పాయ్‌తో బ్రిటిష్ హైకమిషనర్ చర్చలు

న్యూఢిల్లీ, మే 24: ఢిల్లీలోని హైకమిషనర్ సర్ ఆర్థిబాల్డుపై ఈ వేళ భారత ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యదర్శి సర్ గిరిజాశంకర్ బాజ్పాయ్‌గారిని సందర్శించారు. ఈసమావేశంలో ఆయన బాజ్పాయ్‌గారితో ఇరాన్ పెట్రోలు సమస్యనుగురించి సంప్రతింపులు జరిపినట్లు తెలుస్తున్నది. పెట్రోలు గనులను జాతీయంచేయటం విషయమై ఆంగ్లో-ఇరానియన్ కంపెనీకి ఇరాన్ ప్రభుత్వానికి వచ్చిన వివాదమ సద్దుబాటు చెయ్యటంలో తోడ్పడవలసిందని భారత ప్రభుత్వానికి బ్రిటన్ విజ్ఞప్తి చేసినట్లు అధికార రీత్యా తెలియవచ్చింది.

ఇదేవిధంగా పాకిస్తాన్, ఇరాక్, ఫ్రాన్స్ మొదలైన దేశాలకు కూడా బ్రిటన్ విజ్ఞప్తి పంపింది.

లండన్‌వర్గాల వ్యాఖ్యానం

లండన్, మే 24: పెట్రోలు గనుల విషయమై బ్రిటన్‌తో రాయబారాలద్వారా సమాధానానికిరావలసిందని ఫ్రాన్సు, ఇండియా పాకిస్తాన్, టర్కీలు ఇరాన్ ప్రభుత్వానికి త్వరలో విజ్ఞప్తి చేయవచ్చునని ఇక్కడ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నవి.

పర్షియాలో రష్యా సేనలు ప్రవేశించే అవకాశం

వాషింగ్టన్, మే 28: కొరియాలో అమెరికన్ సేనలు కూరుకుపోయి ఉండగా, రష్యన్ సేనలు పర్షియాలో ప్రవేశించేప్రమాదము ఉన్నదని అమెరికన్ యుద్ధశాఖకార్యాలయాధిపతి జనరల్ బ్రాడ్లీ నేడు సెనేట్ సాయుధబలాల, విదేశ వ్యవహారాల కమిటీ ఎదుట వాఙ్మూలం ఇస్తూ హెచ్చరించారు.

"కొరియా యుద్ధాన్ని ముగించాలన్న అవశ్యకత దృష్ట్యా అమెరికన్ యుద్ధ శాఖాధికారులు పర్షియాలో రాబోవు పరిస్థితులను ఎట్లా భావిస్తున్నారు?" అని సెనేటర్ బ్రూస్టర్ ప్రశ్నించగా బ్రాడ్లీ ఈ విధంగా సమాధానం ఇచ్చారు.

"కొరియా సమస్య ఎంత పొడిగించ బడితే అంతవరకు మనం ఇతరతోట్ల తగినవర్య తీసుకొనేలేము. ఆ పరిస్థితుల్లో రష్యా తన సేనలను నడిపించి మరొక దురాక్రమణను సాగించే అవకాశం ఉన్నది. అయితే ఇది యుగోస్లావియా, ఇండోచైనాలపై దాడి ప్రమాదం కన్నా ఎక్కువ కాదో చెప్పలేను. కాని మొత్తానికి ఆ ప్రమాదం ఉన్నది. దాని నెదుర్కొనటానికి ఇంకా తగిన స్థితిలో మనం ఉండవలెను. జనరల్ మెకార్థర్ ప్రతిపాదన కొరియా యుద్ధాన్ని ముగించదు."

కిందటి సవంబరులో కోటి డాలర్ల విలువగల ఆయుధ సామగ్రిని ఫార్మోజాలోని కొమింటాంగ్ అధికారులకు సప్లయి చేశామనీ, మరి 80 కోట్ల డాలర్ల సప్లయి త్వరితపరిచబడినదనీ జనరల్ బ్రాడ్లీ తెలియజేశారు.

పర్షియానుంచి బ్రిటిష్ ప్రజల ఖాళీ

పైరైస్, మే 28: పర్షియానూనెగని రేవు ఆబదాన్ నుంచి బ్రిటిష్ కుటుంబాలను కొన్నిటిని తీసుకుని నేడొక బ్రిటిష్ ఓవర్సీస్ విమానకంపెనీ విమానం ఇక్కడ దిగినది. అవసరమయితే పర్షియానుంచి బ్రిటిష్ కుటుంబాలన్నిటినీ విమానాలద్వారా ఖాళీచేయించటానికి ఆ కంపెనీ ఒక పథకాన్ని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇరాక్‌లో కూడా నూనె తగాదా?

బాగ్దాద్, మే 28: ఇరాక్ జాతీయవాద పక్షమయిన 'ఇస్తిక్‌లాల్' పార్టీ ఉపనాయకుడు నేడు పార్లమెంటులో ఇరాక్ నూనె పరిశ్రమ జాతీయకరణం విషయమై ఈతడవ సమావేశంలో చర్చ జరగాలని ప్రతిపాదించారు. ఇరాక్ ప్రభుత్వం దానిని త్రోసిపుచ్చింది.

జోర్డన్ బ్రిటిష్ సేనానిపై హత్యాప్రయత్నం?

అమన్, మే, 28: జోర్డన్ ఆరబ్ లీజియన్ సేనానీ, బ్రిటిష్ జాతీయుడూ అయిన జనరల్ గ్లబ్ 'పాషా'ను హత్యచేయటం కోసం ఒక అగ్నిబుర్రతుపాకి కాల్చినట్లు టెల్ ఎవీవ్ పత్రిక కెరూసలెంపోస్టు నేడు ప్రకటించినది. ఈ వార్తను ఇక్కడి అధికారులు ఖండిస్తున్నారు.

ఆచార్య కృపలానీ

న్యూఢిల్లీ, మే 11: గాంధి ఆశ్రమ కార్యకర్తల సభలో పాల్గొనడానికి వల్లియుండిన ఆచార్యకృపలానీ, శ్రీమతి సుచేతాగార్లు మీరటునుంచి యివాళ ఉదయం యిక్కడికి తిరిగివచ్చారు.

మిత్రరాజ్యాలకు అమెరికా ఆర్థిక, సైనిక సహాయం

కాంగ్రెస్‌నుట్రూమన్ అభ్యర్థించేసూచన

వాషింగ్టన్, మే 28: దాదాపు 50 విదేశాలకు ఆర్థిక సైనిక సహాయంచేసేందుకుగాను 8,500 మిలియన్ డాలర్ల మొత్తాన్ని అర్థిస్తూ కాంగ్రెసుకు సమర్పించటానికి కట్టుదిట్టమైన ఒక నివేదికను అధ్యక్షుడు ట్రూమన్ తయారుచేసినట్లు తెలుస్తున్నది. దూరప్రాచ్యాలలోనూ, ఉత్తర అట్లాంటిక్ ప్రాంతంలో నూ ఉన్న మిత్రరాజ్యాలవారికి అదనపు ఆయుధ సామగ్రికిగాను ఇందులో 6,200 మిలియన్ డాలర్లు కేటాయించటం జరుగుతుంది. ముఖ్యప్రాధాన్యదేశాలవారు ఆర్థికంగా కోలుకోవటానికిగాను 125 మిలియన్ డాలర్లు కేటాయించటమనేది ప్రథమపర్యాయంగా ఈసారిజరుగుతున్నది. ఈమొత్తాలను వంపుతూ, వీటితోపాటు వంపవలసిన సందేశాన్ని కూడా ట్రూమన్ అధ్యక్షుడు తయారుచేస్తున్నారు. వీనిని రేపు, యెల్లుండిలోగా కాంగ్రెసుకు పంపవచ్చు.

జూలై 1 తో ఆరంభమయ్యే సంవత్సరం పద్దు క్రింద ఉన్న మొత్తాన్ని కేటాయించమని అడగటం జరుగుతున్నది. ఈఏడాది బడ్జెటులో ఈపద్దు క్రింద ఉన్న మొత్తం కంటే ఇప్పుడు కేటాయింపు ఇరిగినప్పుడు 10 వేల మిలియనుల డాలర్లు విదేశాలకు సహాయం చేసే కార్యక్రమానికి గాను కేటాయింపుచేయటం జరిగింది. ఇది కాక ప్రభుత్వమువారి ఎగుమతి-దిగుమతి బాంకుకు మరొక 10 వేల మిలియన్ల డాలర్ల మొత్తాన్ని అప్పుగా ఇచ్చే అధికారంకూడా యేర్పాటైంది.

బడ్జెట్ సంఘమువారితో చర్చలు జరిగిన మీదట ప్రస్తుతము కేటాయించబోయే మొత్తాన్ని చాలామటుకు కుదింపుచేయటం జరిగిందని అధికారులు అన్నారు. ప్రతి విషయాన్ని సూక్ష్మంగా పరిశీలించే కాంగ్రెసువారికి ప్రతి పద్దు సహేతుకమైనదేనని సమర్థించటానికి వీలుగా ఉండేటందుకుగాను పాలనాధికారులు కొన్ని పద్దులను తొలగించివేశారుట.

కప్యాంగ్‌లో మిత్రరాజ్యసమితి పటాలాలు

టోకియో, మే 24: సెవూల్‌కు 40 మైళ్లు ఈశాన్యంగావున్న కప్యాంగ్ లో మిత్రరాజ్య సమితివారి పటాలాలు సంచారం చేస్తున్నాయని నేటి వుదయం 8-వ అర్మీవారు చేసిన ప్రకటనవల్ల తెలుస్తోంది.

చైనాపై సంపూర్ణమైన ఆంక్షల విధింపు

చైనా, రష్యాల ఆర్థిక సమైక్యతకు దారి తీయవచ్చు

చికాగో, మే 28: "చైనాపై సంపూర్ణమైన ఆంక్షలు విధించినట్లయితే చైనా, రష్యాలు ఆర్థికంగా సమైక్యం కాగల"వని బ్రిటిష్ రాయబార కార్యాలయంలోని మొదటి కార్యదర్శి లార్డ్ కెల్లీతో గతరాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:-"అంతే కాక, ఆ ఆంక్షల ఫలితంగా హాంకాంగు నశిస్తుంది. హాంకాంగు సంపూర్ణంగా చైనాతో వాణిజ్యంపై ఆధారపడి ఉన్నది."

ఫ్రెంచి బడ్జెటు

పారిస్, మే 24: వచ్చేనెల జరుగబోతున్న జనరల్ ఎన్నికలకు సమావేశాన్ని వాయిదా వేసేముందు, ఫ్రెంచి శాసనసభ ఈవేళ రాత్రి 1951 వ సంవత్సరపు బడ్జెట్టు ఆమోదించింది.

2,72,800 కోట్ల ఫ్రాంకుల వ్యయంతో కూడిన ఈ బడ్జెటుకు అనుకూలంగా 248 గుర్తు వ్యతిరేకంగా 207 మంది వోటుచేశారు. కమ్యూనిస్టులు గాలిస్టులు బడ్జెటుకు వ్యతిరేకంగా వోటుచేశారు.

రాయబారాలద్వారా కొరియా యుద్ధంఅంతంచేసేఅవకాశాలు

అమెరికా విదేశాంగ మంత్రి ఆశాభావం

వాషింగ్టన్, మే 23: "కొరియా యుద్ధం అంతంచేసే విషయంలో, కమ్యూనిస్టు చైనాతో రాయబారాలద్వారా శాంతియుతమైన ఒడంబడిక జరుపుకొనడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని విశ్వసిస్తున్నట్లు అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ ఈ రోజున ప్రకటించారు.

ఉప విదేశాంగమంత్రి డీకరస్కు ఇబీలు చేసిన ప్రకటనపై చర్చిస్తూ ఆయన పైవిధంగా ప్రకటించారు.

పెకింగు ప్రభుత్వంపట్ల కాని, చాంగ్ కై షేక్ ప్రభుత్వంపట్ల కాని అమెరికా అవలంబిస్తున్న వైఖరిలో మార్పులేదని ఆయన చెప్పారు.

ఎచిసన్ ఇంకా ఇలా చెప్పారు:—"కమ్యూనిస్టు చైనాతో రాయబారాల ద్వారా కొరియా వివాదం పరిష్కరించుకొనడానికి అమెరికా పంపిద్దంగా ఉన్నది." కమ్యూనిస్టులు ఇంతవరకు శాంతి సూచనలు చేశారన్న వార్తలను ఆయన ఖండించారు. కొరియాలో యుద్ధం నిలుపుచేయడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగినవనీ, ఆ ప్రయత్నాలన్నీ విఫలమైనవనీ ఆయన చెప్పారు.

ఆయన ఈ సందర్భంలో ఇలా వివరించారు:-"అయినప్పటికీ అట్టి ప్రయత్నాలు ఇకముందు సఫలం కాదని నేను నిరాశ చెందడం లేదు. శాంతియుతంగా ఆ వివాదం పరిష్కరించుకొనడం సాధ్యమేనని నేను ఇంకా ఆశిస్తున్నాను.

"అయితే ఈ పోరాటానికి కారణమైన కమ్యూనిస్టులతోనే అట్టి రాయబారాలు జరుపవలసి ఉన్నది. ఇందు నిమిత్తమై సమితి సైద్ధాంతికులు ద్వారా కాని, సమితి సచివాలయబార సంఘం ద్వారా ప్రయత్నించవలసి ఉన్నది. బహుశః ఆ రెండు సంస్థల ద్వారా ఇట్టి కృషి జరుగవచ్చును."

ఈ విషయంలో ఏ విధంగా కృషిచేయనున్నది. ఆయన వివరించ లేదు.

అమెరికాపై రష్యన్ విమానదాడులు సాధ్యంకాదని జనరల్ బ్రాడ్లీ ప్రకటన

వాషింగ్టన్, మే 28: రాయబారాల ద్వారా శాంతి నెలకొల్పవలసిన అవసరం లేకుండానే, కమ్యూనిస్టులవాడి నిలిచిపోవడంవల్ల కొరియాలో యుద్ధం అంతం కావచ్చునని జనరల్ ఒమార్ బ్రాడ్లీ నిన్న ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మెకార్థర్ బర్తరఫ్‌పై విచారణ సందర్భంలో ఆయన ఇంకా ఇలా చెప్పారు:—రష్యా ఆక్రమణతోకాని, ఆక్రమణ లేకుండానైనా కమ్యూనిస్టు చాయకులతో రాయబారాలు జరిపి, యుద్ధవిరమణ సంధి జరుపుకోవచ్చును.

సైబీరియానుండి కాని, దూరప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలనుండి కాని రష్యన్ యుద్ధవిమానాలు అమెరికాపై దాడి జరపడం సాధ్యంకాదు.

ఫ్లాడివాస్టక్ నుండి అలాస్కా ఎండ్‌లిస్ట్ వరకు ఉన్న దూరంకన్న ఇతర ప్రాంతాలనుండి అమెరికాకు ఉన్న దూరం తక్కువ.

అయితే, అమెరికా రక్షణకు ప్రధానమైన జపాన్, ఒకినావా, ఫార్మోజా, ఫిలిప్పీన్సుపై దాడులు జరుగవచ్చును.

"మెకార్థర్ విచారణ సందర్భంలో బయటపడే అమెరికా యుద్ధపథకాలు రష్యను యుద్ధానికి పురికొల్పవచ్చును. మన అభిప్రాయాలను, ప్రణాళికలను, శక్తి సామర్థ్యాలను గురించి ప్రకటనలు చేయడం అమెరికా భద్రతకు భంగకరం."

సహాయ నిరాకరణజరిపితే ఆంగ్లో-ఇరానియన్ కంపెనీపై తీవ్ర చర్యలు

తీసుకోగలమనిపర్షియా నూనెసంఘసభ్యుని హెచ్చరిక

టెహరాన్, మే 23: "బ్రిటిషు నిపుణులు మాకింద పనిచేయటానికి ఇష్టపడ్డా, పడకపోయినా, ఆంగ్లో ఇరానియన్ కంపెనీకింద నున్న నూనెగనులను వశపరచుకుని పనిచేయించటానికి పర్షియా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. మేము నిర్వహించలేనిది ఏమయినా ఉంటే, దానిని మూసివేస్తాము." అని పర్షియా నూనె జాతీయకరణం బోర్డుసభ్యుడు కాజంహాసెబీ నేడు కైహాన్ పత్రికకు తెలియజేశారు.

హాసెబీ జాతీయకరణం బోర్డు నూనెనిపుణులలో అగ్రగణ్యుడుగా భావించబడుతున్నారు.

"బ్రిటిష్ నిపుణులు సహకరించకపోతే ఉత్పత్తి తగ్గి ప్రపంచం నష్టపడుతుంది. దానికి మా బాధ్యత ఉండదు." అని ఆయన అన్నారు.

"ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ఇందులో సహకరించకపోతే ఏం చేస్తారు?" అని ఆ పత్రిక విలేకరి ప్రశ్నించగా హాసెబీ ఈ విధంగా జవాబిచ్చారు." నూనె పరిశ్రమను జాతీయపరిచేస్తూ శాసనం చేయబడి నప్పటి నుంచీ, ఆ కంపెనీ కేవలం ధర్మకర్తగా మారిపోయినది. ఇప్పుడు అదిమాలో సహకరించకపోతే అపకర్తగా పరిగణించ బడుతుంది. అప్పుడా విషయం. మా న్యాయస్థానాలచేత పరిష్కారం చేయబడుతుంది. న్యాయస్థానాలు తమకు చాలయినట్లుగా ఆ నిర్ణయాలను అమలు జరుపుతాయి. "నూనె పరిశ్రమ జాతీయం చేయబడినతరువాత అమ్మకాలను పరిశీలించి, ఖర్చులుపోను మిగిలిన సొమ్మును రాబట్టి తీసుకుతాము."

హాసెబీ ఇంతకుమించి తన అభిప్రాయాన్ని వివరించలేదుగాని, అభిజ్ఞవర్గాలుమాత్రం దీని అభిప్రాయం అవసరమయితే సైనికులు కూడ బడితారనే అయిఉన్నదని చెపుతున్నారు.

ప్రత్యేక సన్నాహాలు

నూనెగని ప్రాంతమయిన ఖుజిస్థాన్ పొత్త పోలీసు అధికారులంతా తొలగించబడి వారి స్థానంలో కొత్తవారు నియమించబడ్డారని తెలియవచ్చినది. అంతరంగిక శాఖామంత్రి జనరల్ జాహెదీ ఖుజిస్థాన్ ప్రాంత గవర్నర్లందరినీ ఒక రహస్య సమావేశానికి పిలిపించి ఏవో ఉత్తరువుల నిచ్చినట్లు తెలుస్తున్నది.

ఇదివరకు ఆంగ్లో ఇరానియన్ కంపెనీతో లావాదేవీలు జరిపే ఆర్థిక శాఖయొక్క ఉపశాఖలన్నీ రద్దు చేయబడి, దాని జాతీయకరణ సంస్థలో లీనం చేయబడినవి.

ఫ్రెంచి నూనె నిపుణుడు ప్రొఫెసర్ గిడెల్ నేడు పారిస్‌లో ఒక ప్రకటనచేస్తూ పర్షియా ప్రభుత్వం ఆంగ్లో ఇరానియన్ కంపెనీ నూనెగనుల విషయమై చర్చించినదని వెల్లడించారు.

తాను కోరినట్లు సంప్రదింపులు జరక్కపోతే ఆంగ్లో ఇరానియన్ కంపెనీ తన 100 పెట్రోలు టాంకర్ (ఓడ) లను పర్షియా ప్రభుత్వానికి అందనివ్వదని తెలుస్తున్నది.

పర్షియా ప్రధాని డాక్టర్ ముసాదిక్

టెహరాన్, మే 28: పర్షియా ప్రధాని డాక్టర్ మహమ్మద్ ముసాదిక్ ఇక్కడిపార్లమెంటులో తన ఆశ్రయం విడిచి, పోయవారం రాత్రి వెళ్ళారు. ఆయన ఇంతవరకు ఇక్కడికి తిరిగి రాలేదు.

ఆయన ప్రస్తుతం ఎక్కడ ఉన్నదీ తెలియదనీ, టెహరాన్‌లో ఆయన స్వగృహంలోనే ఉండి వచ్చునని పార్లమెంటు అధికారులలో ఒకరు చెప్పారు.

విదేశాంగమంత్రి ఎచిసన్ ప్రకటన

వాషింగ్టన్, మే 28: పర్షియా పూర్వ శామాధికారాన్ని అధిక్షేపించే ఉద్దేశ్యం అమెరికాకు లేదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్ నేడు ప్రకటించారు.

నూనె పరిశ్రమను జాతీయం చేయడానికి పర్షియా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆయన ఇలా వ్యాఖ్యానించారు:

ఈవిషయంలో పర్షియా, బ్రిటన్ దేశాలు సామరస్యంతో వ్యవహరించాలని మాత్రమే అమెరికా అభ్యర్థించినది.

ఆ ఉభయదేశాల క్షేమాన్ని కాంక్షిస్తున్న కారణంచేతనే అమెరికా అవిధంగా సలహా ఇచ్చినది.

"రాయబారాలద్వారా ఈ నూనెగాదా పరిష్కారం కావడం ప్రజాస్వామ్య దేశాలకు వాంఛనీయమైనది."

"ఆంగ్లో-ఇరానియన్ నూనెసంస్థను పర్షియా ప్రభుత్వం స్వాధీనం చేసుకొనకూడదని అమెరికా తెలుస్తున్నది."



ఓవర్సీర్ తరగతి

గవర్నమెంటు పరీక్షకు తయారగు ఒక సంవత్సరపు ఓవర్సీర్‌కోర్సు 28-5-51 నుండి ప్రారంభమగును. ఎస్.ఎస్.ఎల్.సీలు(ప్యాసయినవారు,తప్పినవారున్ను) దరఖాస్తులు పంపుకోవచ్చును. ప్రాస్పెక్టసు, దరఖాస్తుఫారములకు మణియార్డరు ద్వారా ఒకరూపాయ పంపండి. ప్రిన్సిపాల్, సర్వేస్కూలు, మద్రాసు 2.

నాణ్యత - అందము

ప్రపంచ ప్రసిద్ధిచెందిన ఆ గడియారములకు శేషము జాగుకదార్లకొరకు దిగుమతి చేయబడినవి. అన్ని జాపీలు స్విస్ తయారు. పరిగా పైన పేర్కొన్న గ్యారంటీ ఇవ్వబడును. 17 జాయల్సు అమర్చిన జాపీలు 5 సంవత్సరాల గ్యారంటీ. 15 జాయల్సుని 5సంవత్సరాలు 7జాయల్సుని 2సంవత్సరాలు మించినవని 1 సంవ గ్యారంటీ. ఒక గ్యారంటీ కార్డు కేసు, ఒరిజినల్ ప్లాస్టిక్ జాపీ కేసు, వట్టి వ్రతజాపీకేసు పంపబడును. జాపీలు జాగ్రత్తగా చేసిన వి. పి. పార్సిలులో పంపబడును. పాకింగు, పోస్టేజి, రేజిస్ట్రేషన్ ఉచితము. పట్టు లేని ఒక అమెరికన్ ప్లాస్టిక్ మనీపర్సు 31-5-1951 వరకు ప్రతిజాపీకోసం ఉచితంగా సప్లయి చేయబడును.

చిన్న రౌండు పైజా 8¾

క్యా. నం.				ధర రు.
308	రోల్డ్‌గోల్డ్ కేసు	జాయల్సుతో		36
406	..	5	జాయల్సు	48
504	..	7	..	60
601	క్రోం స్టీల్‌బ్యాక్	15	..	72
602	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బ్యాక్	15	..	72



సెంటర్ సెకండ్ పైజా 9¾

309	క్రోం కేసు	జాయల్సుతో		36
404	రోల్డ్‌గోల్డ్ కేసు	5	జాయల్సు	48
502	..	7	..	60
603	క్రోం స్టీల్‌బ్యాక్	15	..	72
604	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బ్యాక్	15	..	72
1004-20	మైక్రోస్కోపు గోల్డ్	17	..	120

కర్వాక్సు పైజా 7¾

410	రోల్డ్‌గోల్డ్ కేసు	5	జాయల్సు	48
508	...	7	..	60
605	క్రోం స్టీల్‌బ్యాక్	15	..	72
608	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బ్యాక్	15	..	72
705	గోల్డ్ గోల్డ్ స్టీల్ బ్యాక్-అప్టిక్ గ్లాసుతో	17	..	84



టానూ పైజా 6¾

412	రోల్డ్‌గోల్డ్ కేసు	5	జాయల్సు	48
510	..	7	..	60
607	క్రోం స్టీల్‌బ్యాక్	15	..	72
608	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బ్యాక్	15	..	72
706	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బ్యాక్ అప్టిక్ గ్లాసుతో	17	..	84

స్త్రీల పైజా 5¼

512	రోల్డ్‌గోల్డ్ కేసు	5	జాయల్సు	60
611	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బ్యాక్	15	..	72
707	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బ్యాక్ అప్టిక్‌గ్లాసు విత్‌దారం	15	..	84
1005-20	మైక్రోస్కోపు గోల్డ్ కేసు-ఎరని సెంటర్ సెకండ్, విత్‌దారం	17	..	120
1006-18	క్యా. గోల్డ్‌కేసు	15	..	120



వాటర్‌ప్రూఫ్ సెంటర్ సెకండ్ లేడియం డయల్ పైజా 10¼

608	క్రోం స్టీల్‌బ్యాక్	15	జాయల్సు	72
610	రోల్డ్‌గోల్డ్ స్టీల్‌బ్యాక్	15	..	72
701	క్రోం స్టీల్‌బ్యాక్ అల్ ప్రూఫ్	17	..	84
1002-20	మైక్రోస్కోపు గోల్డ్ కేసు అల్ ప్రూఫ్	17	..	120
702	క్రోంస్టీల్‌బ్యాక్ (చిన్నది 8¾) పైజా అల్‌ప్రూఫ్	15	..	84
1008	క్రోం స్టీల్‌బ్యాక్ (చిన్నది 8¾) పైజా అల్‌ప్రూఫ్	17	..	100

సైంటిఫిక్ - పాకెట్ కాపీలు

302	ఇంగ్లీష్ అలారం టేబిల్‌క్లాక్ పెద్ద పైజా. విస్కరగా అలారంకొట్టునది	36
201	జర్మన్ పాకెట్‌వాచి. క్రోం కేసు, హాదాయర్	24
301	జర్మన్ పాకెట్‌వాచి. రోల్డ్‌గోల్డ్ కేసు, రేడియం డయల్	36

SWISS WATCH Co.
Post Box No. 3552, Bombay 4.

గంటల పంచాంగం

ఖర సం॥ వైశాఖ బు॥ పంచమి
1951 సం॥ మే 25 శుక్రవారం
సూర్యోదయము గం॥ 6-2 ఉదయం 5-30 వర్జ్యం రా 9-15 ల 10-45 వ.
బు॥ పక్షి మే 26 శనివారం
శు॥ పక్షి వ 3-52 గ్రహ వ 4-5 వర్జ్యం రా 7-58 ల 9-31 వ.

ఆంధ్రపత్రిక

ఉత్తరవ్రాయ మొదటిపేజీలో చిరునామా చూడండి.
యుద్ధప్రయత్నము వల్ల కాగితపు కొరత కారణాన పత్రికను పరిమితమైన పరిమాణంలో ప్రచురించవలసి వచ్చినందుకు క్షమాపణ కోరుచున్నాము. (మహాపాత్రము) కార్యనిర్వాహకవర్గము కెండ్.

ఖర సం॥ వైశాఖ బు॥ పంచమి
శుక్రవారం

చేనేత పారిశ్రామికులు: ప్రభుత్వ కర్తవ్యము

ఈ రాష్ట్రమునకు మాసమునకు ముప్పదివేల బేళ్ల నూలు సప్లయి అయినగాని చేనేత పారిశ్రామికులు అందరికి నెలపాడుగున పని ఉండెదని పరిశ్రమలమంత్రి శ్రీ పెరుమాళ్ల స్వామి రెడ్డిగారు ప్రకటించియుండిరి. మొన్న నగరములో జరిగిన చేనేత సలహాసంఘ సమావేశమునందు అధికారులు వెల్లడించిన వివరములనుబట్టి ఫిబ్రవరినుండి మూసమునకు పదునైదువేల బేళ్లనూలు మాత్రము ప్రత్యేకింపబడినట్లు తెలియుచున్నది. లోగడ రాష్ట్ర శాసనసభయందు పరిశ్రమలమంత్రి చేసిన ప్రకటనలో ఈ మొత్తము క్రమముగ హెచ్చి జూన్ మాసమునకు అధమము ఇరువదివేలబేళ్లు సప్లయి కాగలదని తెలుపబడెను. రాష్ట్ర చేనేత పారిశ్రామికుల ప్రతినిధులు తెలిపిన విషయములనుబట్టి పదునైదువేల బేళ్లనూలుకూడ సక్రమముగ పంపకమగుట లేదని తెలియుచున్నది.

రాష్ట్రమునకు కావలసిన మొత్తములో అర్ధభాగము సప్లయి అగుచుండిన చేనేత పారిశ్రామికులకు రెండువారములపని యైనా నుండవలెను. కాని కొన్ని ప్రాంతములందు కొన్ని మాసములుగ నూలు సప్లయి లేదని క్రిందటి నాలుగైదుమాసములుగ వెలువడుచుండిన వార్తలు స్పష్టపరచియున్నవి. చేనేత పారిశ్రామికులు గ్రామాధికారులనుండి అనుమతి పత్రములను పొందినగాని నూలు ఇవ్వబడదను నిబంధనవలన కూడ పారిశ్రామికులకు ఇబ్బందులు అధికమగుచున్నట్లు వారిప్రతినిధులు ప్రకటించిరి.

దాదాపు మూడు సంవత్సరముల క్రితము డాక్టరు నారాయణస్వామి నాయుడుగారు రాష్ట్రము నందలి చేనేత పరిశ్రమ స్థితిగురించి సమగ్ర విచారణ జరిపిరి. ఆ విచారణానంతరము ఈ రెండు మూడు సంవత్సరములలో పరిస్థితి పూర్తిగ మారినట్లు పరిశ్రమలమంత్రి ప్రకటించెను. డాక్టరు నారాయణస్వామిగారి సూచనలను అమలుజరుపుటకు రాష్ట్రప్రభుత్వము ఇంతవరకు ఎట్టిచర్యలు తీసుకొనియుండి లేదు.

ఆహారసమస్య విషయములో వలెనే నూలుసమస్య విషయమునను రాష్ట్రప్రభుత్వము చేయకిల్లినది ఎక్కువ లేకపోయినను నిర్వ్యాపారులైన వేలాది పారిశ్రామికులకు జీవనోపాధిని కల్పించుట ప్రభుత్వ కనీస కర్తవ్యము. చేనేత పారిశ్రామికులు ప్రారంభించిన సత్యాగ్రహ ఉద్యమము క్రమముగ తీవ్రమగుచున్నది. రాష్ట్రవ్యాప్తముగ సత్యాగ్రహమును సాగింప సన్నాహములు జరుగుచున్నవి. ఉద్యమము ఇట్టి తీవ్ర రూపమును కాల్పక పూర్వమే ప్రభుత్వము ఈ సమస్యాపరిష్కారమునకు పూనుకొనవలసియుండును. ప్రజాప్రభుత్వమున మిల్లులు జాతీయము చేసిన సూలు మిల్లు క్షేత్రములో ఎంత ఈ రాష్ట్రమునకు లభించుచున్నదో తెలిసి, ఆ నూలు అన్నివర్గములకు సమముగ పంపకమగునట్లు చూడవలెను. రాష్ట్రప్రభుత్వ అధికారులు భావించినట్లు తూలి పెరిగినది గనుక తక్కువవనియున్నను పారిశ్రామికులకు ఇబ్బంది యుండదనుటకు వీలు లేదు. ఇతరవస్తువుల ధరల పెరుగుదలనుబట్టి, జీవనవ్యయ ప్రమాణము విపరీతముగ హెచ్చుటవలనమజూరీని హెచ్చించుట అవసరమైనది అధికారులు ఇదే ధోరణిలో వ్యవహరించిన ఈ సమస్య ఎన్నటికి పరిష్కారముకాదు.

చేనేత పారిశ్రామికులు సత్యాగ్రహమును విరమించుటకు అనుకూలమైన పరిస్థితులను కల్పించుట ప్రభుత్వ బాధ్యత. అట్టిప్రయత్నములలో ప్రభుత్వముతో సహరించుట చేనేత నాయకుల విధి.

ఉప్పు తూకంవేసి అమ్ముట

మదరాసులో క్రొత్తచట్టం

మదరాసు, మే 24: ఉప్పును తూకంవేసి అమ్మాలని నిర్బంధించుటకై, మదరాసు తూకం-కొలతలచట్ట సవరణ బిల్లును మదరాసు ప్రభుత్వంవారు నిన్న ప్రకటించారు. కారణోద్దేశములు యిట్లు తెలిపారు.

ఉప్పును పుట్టిత్తిదారులు, టోకు వ్యాపారస్తులు మదరాసు రాష్ట్రంలో తూకం వేసియు, చిల్లర వ్యాపారస్తులు కొలతప్రకారం విక్రయించుచున్నారు. ఉప్పువాణ్యం చెడకుండా చూచుటకు చిల్లర వ్యాపారస్తులు గూడ తూకంతోనే అమ్ముట మంచిదని ఉప్పు నిపుణుల సంఘంవారు సిఫారసు చేశారు. కొనేవారికి లాభకరంగా ఉండేందుకు తూకం విక్రయపద్ధతి వీలైనంత త్వరలో అమలు చేయాలని ఇండియా ప్రభుత్వంవారు చెప్పారు. కనుక టోకువ్యాపారం చిల్లర వ్యాపారం గూడ ఒకేపద్ధతిని ఉండేలాగు నిర్బంధించ ప్రభుత్వంవారికి అధికారం యిస్తూ యీ చట్టం చేయదలచారు.

శ్రీ ఎల్. ఎం. శ్రీకాంతాగారు

మదరాసు, మే 24: శ్రీ ఎల్. ఎం. శ్రీకాంతాగారు, పెద్యూల్డు తరగతుల కమిషనరు నిన్న విమానంలో మదరాసు వచ్చిరి. షెడ్యూల్డు తరగతులు కొండ జాతులవారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి తెలుసుకోడానికి వీరు వివిధరాష్ట్రాలు సంచారం చేస్తున్నారు. కమ్యూనలు జి. ఓ. ను సుప్రీం కోర్టువారు రద్దుచేసినందున షెడ్యూల్డు తరగతులకు విద్యాపౌకర్యములు చేకూర్చుటకు మదరాసు ప్రభుత్వంవారు చేయవలసిన కృషిగూర్చి ప్రభుత్వంతో చర్చింపనున్నానని వీరు తెలిపేరు.

కమ్యూనిస్టు పోలీసులకు వశమగుట

చెన్నపట్నం, మే 26: పోలీసులు పదుకుండిన అనంతపూరుజిల్లా కమ్యూనిస్టు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నిన్నటి రోజున మదరాసు పోలీసుకమిషనరు వశమయ్యెను.

శ్రీ శ్యామప్రబ్బుల్ భక్త జనసభ ఆధ్వర్యంలో ఏకాంబరేశ్వర అగ్రహారంలో శ్రీ భూమా అంధాళ్ గాత్రపాట. మాస్టరు రాధాకృష్ణమ పిడేలు, పి. ఎస్. అత్యువను మృదంగం పి. ఎస్. ద్రుపం కంజిరా పాటకచేరి 26 వ తే. సా. 6 గ. జరుగును.

చేనేత సత్యాగ్రహం

167 మంది అరెస్టు

మద్రాసు, మే 24: పెద్ద పేరియట్ ముందు సత్యాగ్రహము చేయుటకై చారిటేట, ట్రిప్లికేన్, మైలాపూరు, సైదాపేటల లోని శిబిరములనుండి 11 వళములుగా బయలుదేరిన 167 మంది చేనేత సత్యాగ్రహులును, ఆ యా ప్రాంతములలో పోలీసులు అరెస్టు చేశారు.

నిన్న మధ్యాహ్నం అరెస్టుచేసిన 118 మందిని సాయంకాలము అరెస్టుచేసిన 5 గురిని రాత్రి విడిచిపెట్టారు.

నిన్న సాయంకాలము సైదాపేటలో వీరచేశిరిసంఘాల కార్యకర్తలు సమావేశమై చేనేత సత్యాగ్రహులకు, ద్రావిడకజమునకు సంబంధమున్నట్లు ప్రభుత్వం భావిస్తున్నట్లు కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను ఖండించారు.

చైనానుంచి జొన్నలు

న్యూఢిల్లీ, మే 26: ఇండియాకు సైనాతో జరిగిన కొత్త ఒప్పందపు ప్రకారం, సైనా ఇండియాకు 5 లక్షల టన్నుల జొన్నలను సప్లయిచేస్తుందని; సైనా ఈ జొన్నలను వచ్చే నెలలో రవాణాచేయటం ప్రారంభిస్తుందనీ, నాలుగైదు నెలల్లో రవాణా పూర్తి అవుతుందనీ, భారతప్రభుత్వ అధికారులు ఈరోజు వెల్లడించారు.

ఇండియాకు ఆహారధాన్యాలు ఎక్కువగా సప్లయిచేస్తున్న దేశాల్లో సైనాకు ఈ ఒప్పందపుకథ రెండవస్థానం వచ్చింది. మొదటి స్థానం అమెరికాది.

నిన్న సైనాతో జరిగిన ఒప్పందపుకథలో కలుపుకొని ఇండియాకోసేదు విదేశాల్లోంచి 40 లక్షల టన్నుల ఆహారధాన్యాలు సప్లయి అవుతవి. అంటే కావలసినదాన్లో మూడింట రెండవంతుల సప్లయికి అప్పటికే ఏర్పాట్లు జరిగినై.

బొంబాయి వెండి బంగారు మార్కెట్

బొంబాయి, మే 24: నేటి మధ్యాహ్నం 2-15గంటలకు బొంబాయి వెండి బంగారుమార్కెటు ధరలు ఈ విధంగా ఉన్నవి: వెండి (100 కిలు) రు. 201-11-0; బంగారం(తులం) రు. 145-0-0; సవరన్ 1 కి రు. 70-8-0.

ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి

చట్ట నిర్మాణాధికారులకు వదలాలని పార్లమెంట్ తీర్మానం

న్యూఢిల్లీ, మే 26: రాబోయే ఎన్నికల్లో అభ్యర్థులు ప్రచారానికై పెట్టే ఖర్చుకు గరిష్ఠపరిమితిని నిర్ణయించే బాధ్యతను చట్ట నిర్మాణాధికారులకే వదిలి పెట్టాలని భారత పార్లమెంటు నేడు నిర్ణయించినది. ఈ గరిష్ఠ పరిమితిని ప్రజా ప్రాతినిధ్య శాసనంలో నే నిర్దేశించాలని శారంగధర దాస్ గారు ప్రతిపాదించిన సవరణను తోసివేసినది.

నేటి చర్చ ప్రారంభం కాగానే, 40 నిమిషాల్లో 14 క్లాజులను (62 మొదలు 74 వరకు) త్వరితత్వరగా పార్లమెంటు ఆమోదించినది. ఇవన్నీ వోటింగు పద్ధతి, బోట్లను లెక్కపెట్టే ఏర్పాట్లు మొదలైనవాటికి సంబంధించినవి.

అనంతరం అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన క్లాజులు చర్చకు వచ్చినప్పుడు శారంగధరదాస్ గారు పార్లమెంటు ఎన్నికల అభ్యర్థులు 7 వేల రూపాయలకూ, రాష్ట్ర సభల అభ్యర్థులు 8 వేల రూపాయలకూ మించి ఎన్నికలకోసం ఖర్చుపెట్టరాదని ఒక సవరణను ప్రతిపాదించారు. ధనిక అభ్యర్థులకు పేద అభ్యర్థులకన్నా ఎక్కువ సౌకర్యాలు లేకుండా చేయాలంటే ఇది అవసరమని ఆయన వాదించారు. ఈ సవరణను ఎస్.ఎస్. దాస్, ఎ. ఎం. రత్నస్వామి, హెచ్. వి. కామత్ ప్రభృతులు బలపరిచారు. కాని పార్లమెంటు దానిని తోసివేసి, క్లాజులను యథాతథంగా ఆమోదించినది.

ఎన్నికల ట్రిబ్యునల్‌లో ఒక అధ్యక్షుడు, ఒక సభ్యుడు వుండాలని నిర్దేశిస్తున్న క్లాజుకు యిద్దరు సభ్యులుండాలని మునీశ్వర్‌దత్ ఉపాధ్యాయగారు ప్రతిపాదించిన సవరణ ఆమోదించబడినది. ఈ ట్రిబ్యునల్ కార్యకలాపానికి సంబంధించిన క్లాజులు ఆమోదించబడినవి.

తిరువాంకూర్ అంబేద్కర్ కోరికమీద పభ రేపటికి వాయిదా పడినది.

పత్రికా స్వాతంత్ర్యం

నెహ్రూ-గుప్త ఉత్తరప్రత్యుత్తరాలు

న్యూఢిల్లీ, మే 28: రాజ్యాంగంలో వాక్ స్వాతంత్ర్యానికి సంబంధించిన 19(2) వ సూత్రానికి ప్రతిపాదించబడిన సవరణల గురించి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూకూ అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షులు లాలా దేశబంధు గుప్తగారికీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఈరోజు పత్రికలకు ప్రకటనార్థం విడుదల చేయబడినవి.

ఈ సవరణలను ప్రతిపాదించటంలో పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టాలన్న ఉద్దేశం తమకంతమాత్రం లేదనీ, అసలు నిజానికి వాటిని ప్రతిపాదిస్తున్నప్పుడు తమ మనస్సులోకి పత్రికల గురించిన ఆలోచనే రాలేదనీ, పండిట్ నెహ్రూ ఈ ఉత్తర ప్రత్యుత్తరాలలో స్పష్టం చేశారు.

ఈ కొత్త సవరణ ప్రకారం పాతకాలపు కఠిన శాసనాలన్నీ తిరిగి ప్రవేశపెట్టే పాత కాలం ఉన్నమాట నిజమేనని ఒప్పుకుంటూ అలాటి శాసనాలను పత్రికల విషయంలో మనుకు చేయనివ్వమని పండిట్ నెహ్రూ హామీయిచ్చారు. ఈ సవరణలేవీలో పత్రికలమీద అవసర నిర్బంధాలేవి విధించకూడదని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకూ తాము ఉత్తర్వులుకూడా చేయబోతున్నట్లు ఆయన వెల్లడించారు.

అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభతో సంప్రతింపులు జరిపి అనతికాలంలోనే తాము పత్రికలకు సంబంధించి ఒక సమగ్రమైన సూతన శాసనాన్ని ప్రవేశపెట్ట గలమనికూడా పండిట్ నెహ్రూ హామీయిచ్చారు. పండిట్ నెహ్రూలా లోపాయకారిగా యిచ్చిన ఈ హామీలకు రాజ్యాంగరీత్యా ఏ మాత్రమూ విలువ లేదనీ, అమెరికా రాజ్యాంగంలో పత్రికా స్వాతంత్ర్యం వాక్ స్వాతంత్ర్యానికి సంబంధించివున్న ఒకటవ క్లాజు మాత్రం క్లాజు ఒకటి భారత రాజ్యాంగంలో కూడా చేర్చాలనీ గుప్తగారు తమ ప్రత్యుత్తరంలో సూచించారు. కాని పండిట్ నెహ్రూ ఈ సూచనకు అంగీకరించలేదు.

వారిమీద, గుప్తగారు, 19 (2)వసూత్రానికి ప్రతిపాదించిన సవరణ అతి విశృంఖలంగా వుందనీ, పండిట్ నెహ్రూ చెప్పినట్లు ఒక నిర్దిష్ట కాలవ్యవధికాకా పదా సర్వదా పత్రికలమీద నిర్బంధాలు విధించే అధికారం ప్రభుత్వానికి దీనివల్ల సంక్రమించ గలదనీ, ఆక్షేపించారు. పార్లమెంటులో ఏ పక్షానికి అధిక సంఖ్యాబలంవస్తే ఆ పక్షం తనకు వ్యతిరేకమైన పత్రికలను అన్నిటినీ తొక్కి పారేసేందుకు ఈ సవరణ చక్కని వీలు కల్పిస్తున్నదనీ, ఇలాంటి అసాధారణమైన సవరణను తాము ఆమోదించ జాలమనీ, గుప్తగారు స్పష్టీకరించారు.

సెలవు కాలంలో గవర్నర్ల వేతనాలు

న్యూఢిల్లీ, మే 26: ఇండియాలోని ఉన్నా, లేక విదేశాలకు వెళ్లినా, సెలవు కాలంలో రాష్ట్ర గవర్నర్లకు సెలవు 2,750 రూపాయల వేతనం లభిస్తుందని దేశాంగశాఖామంత్రి ఈ రోజున పార్లమెంటులో చెప్పారు.

స్వపరిపాలక సంస్థల ఆర్థిక వ్యవహారాలపై కంట్రోలు

న్యూఢిల్లీ, మే 26: స్వపరిపాలనాధికారం కలిగిన సంస్థలు, చట్టరీత్యా స్థాపించబడిన సంస్థల ఆర్థిక వ్యవహారాలపై కంట్రోలు విషయాన్ని భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నేడు పార్లమెంటులో ప్రకటించారు.

తాకూర్ నిరంజన్‌సింగు

జబ్బల్‌పూరు, మే 26:: పరసింగపూరు నియోజక వర్గంనుండి శాసనసభ సభ్యుడుగా ఎన్నుకొనబడిన తాకూర్ నిరంజన్‌సింగు కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి వేశారు.

పంజాబ్ మంత్రివర్గ పునర్నిర్మాణ సమస్య

పార్లమెంటరీబోర్డు సూచనకు డాక్టర్ భార్గవ నిరాకరణ

న్యూఢిల్లీ, మే 26: పంజాబ్ మంత్రివర్గ నిర్మాణ సమస్యను పరిశీలించేనిమిత్తం కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు నేటిరాత్రి 45 నిమిషాలపాటు సమావేశం జరిపినది. ఈ సమావేశంలో నిర్ణయాలేమీ జరుగలేదు. ఇదే విషయమై పార్లమెంటరీబోర్డు రేపుకూడా సమావేశం జరుపుతుంది.

మంత్రివర్గంలో చేర్చుకోవడానికి గాను పార్లమెంటరీబోర్డు ఇప్పటికి అయిదుగురు మంది పేర్లను సూచించినది. కాని పంజాబ్ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకుడు డాక్టర్ గోపీచంద్ భార్గవ వాటిని ఆమోదించలేదు.

అయినప్పటికీ మంత్రివర్గాన్ని విస్తరించేయడం గురించి పార్లమెంటరీబోర్డు చర్చించడంలేదు.

'పెప్సూ' రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి రాజీనామా

పాటియాలా, మే 21: పంజాబ్ కాంగ్రెసులోని మరొక విభిన్న వర్గాల ప్రతినిధులతో ప్రజాప్రభుత్వం నెలకొల్పడానికి జరుగుతున్న "ప్రయత్నాలు"పట్ల నిరసన పూర్వకంగా పాటియాలా, తూర్పు పంజాబు సంస్థానాల సమాఖ్య రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి సర్దార్ భగవంత్ సింగు కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా సమర్పించారు.

అట్టి మంత్రివర్గం నిర్మించడంవల్ల సమాఖ్యలోని మతతత్వులను బలపరచడం మాత్రమే జరుగుతుందని ఆయన అభిప్రాయపడినారు.

అమెరికా ధాన్యం సప్లయి బిల్లుపై వోటింగు

వాషింగ్టన్, మే 24: అమెరికాలో 20 లక్షల టన్నుల ఆహారధాన్యం కొనుక్కోడంకు ఇండియాకు 19 కోట్లడాలర్ల అప్పు ఇవ్వాలనే బిలుమీద అమెరికా దిగువ శాసన సభలో ఈవేళ వోటింగు జరుగవచ్చునని తెలుస్తున్నది.

మొదటిరోజు చర్చ ఏకోరణిలో నడిచింది. నిన్న కూడా ఇంచుమించు అదే ధోరణిలో చర్చ జరిగింది. అంటే దక్షిణదేశానికి చెందిన డెమోక్రాట్లు కొందరు (డిక్సీక్రాట్లు) బిల్లును ప్రతిఘటిం డడమూ, ప్రభుత్వ పక్షీయులైన డెమోక్రాట్లు కొందరూ, రిపబ్లికన్లు కొందరు బిల్లుమలపరచడమూ జరిగింది.

డెమోక్రాట్ పక్షీయుడైన యూజీన్ కాక్స్ విన్నటి సమావేశంలో తన ప్రత్యామ్నాయ బిల్లును ప్రవేశపెట్టాడు.

మైక్ మాన్స్‌ఫీల్డు, మెల్విన్ ప్రైస్ మొదలైన డెమోక్రాట్ పక్షీయులు, కాక్స్ బిల్లును తీవ్రంగా ప్రతిఘటించారు. అప్పటికి కొంతమేరకు మోనాకైట్ (అణుశక్తిఉత్పాదనకు పనికివచ్చే ముడిసరుకు) దొరుకుతుందని నిర్బంధం విధించటం, ఏమాత్రమూ పనుకుగాలేదని ఇండియా అమెరికాల పరస్పర సంబంధాలను విమర్శింపజేయటం తప్ప ఈనిబంధనవల్ల ప్రయోజనమేమీ లేదనీ, వారు విమర్శించారు. ఇండియా మాంగనీసు మైకా మొదలైన కీలకపదార్థాలనేకం అమెరికాకు దొరుకుతులు చేస్తూనే ఉంది. అందుచేత ఏ రకం కీలకపదార్థాలను సప్లయి చేయాల్సిన అవసరమున్నదో అర్థమవుతుందనీ వారు వాదించారు. ఇండియాకు అన్నీ ఇవ్వకూడదని వాదించిన కాక్సు ఇప్పటికే బిల్లు ప్రతిపాదిస్తున్నాడంటే అది చిత్త కుద్రిలో చేసిన పని కాదనీ, ఏదో విధంగా ప్రతిబంధికాలు కల్పించటమే ఆయన అభిప్రాయం అయివున్నట్లు దీనివల్ల స్పష్టపడుతోందనీ, వేణ్ఫు ఫుల్డన్ (రిపబ్లికన్) అన్నాడు.

'సి' భాగంలోని రాష్ట్రాలకు 'ఎ' భాగంలోని చట్టాల వర్తింపు

కేంద్ర ప్రభుత్వానికి అధికారమిచ్చే చట్టం చెల్లుతుందని సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, మే 28: 1950 'సి' భాగంలోని రాష్ట్రాలచట్టం 2 వ సెక్షన్‌లోని కొంతభాగం న్యాయవిరుద్ధమైనదని సుప్రీంకోర్టులు ఈ రోజున తీర్పు చెప్పినది. ఏ 'భాగంలోని రాష్ట్రాలలో అమలులో ఉండే చట్టాలను 'సి' భాగంలోని రాష్ట్రాలకు వర్తింపచేయడానికి ఈ భాగం కేంద్రప్రభుత్వానికి అధికారం ఇస్తున్నది.

అయితే, 'సి' భాగంలోని రాష్ట్రాలలో అమలులో ఉండే కేంద్రచట్టాలు కొన్ని ఇతర మైనవాటిని రద్దుచేయడానికి అధికారమిచ్చే అదే సెక్షన్‌లోని రెండవభాగంమాత్రం చెల్లకూడదని సుప్రీంకోర్టులు తీర్పు చెప్పినవి.

రాజ్యాంగ చట్టంలోని 148 వ నిబంధన రీత్యా అధ్యక్షుడు తమకు నివేదించిన సమస్యలను పరిశీలించి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో అధిక సంఖ్యాకులు పైవిధంగా నిర్ణయించారు.

ఢిల్లీ (శాసనాలు) చట్టము, అజ్మీర్-మీర్వారా (శాసనాలవర్తింపు) చట్టము, 'సి' భాగంలోని రాష్ట్రాల (శాసనాలు) చట్టము న్యాయ విరోధమైనవా, కాదా అనే విషయాన్ని నిర్ణయించమని అధ్యక్షుడు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

ప్రధాన న్యాయాధిపతి సర్ హరిలాల్ కనియా, న్యాయమూర్తులు భజల్ అలీ, పతంజలిశాస్త్రి, మెహర్‌చంద్ మహాజన్, బి. కె. ముఖర్జీ, ఎస్. ఆర్, దాస్, బి.బి. జగన్, బోస్ గారలు ఆ చట్టాలపై విచారణ జరిపి, విడివిడిగా తీర్పులు చెప్పారు.

ఆ చట్టాలన్నీ చెల్లుతాయని ఇండియా అడ్వొకేట్ జనరల్ వాదించారు.

కోటిపల్లి పంచాయతీబోర్డు

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా కోటిపల్లి పంచాయతీబోర్డు అధ్యక్షుని ప్రభుత్వంవారు ఉద్యోగంనుండి తొలగించేశారు.

లాయిడ్స్‌బ్యాంకు దోపిడి

వివిధరాష్ట్రాలలో వ్యాపించి ఉన్నదొంగల ముఠా చర్య

బొంబాయి, మే 26: ఏప్రిల్ 20 వ తేదిని ఇక్కడి లాయిడ్స్‌బ్యాంకువద్ద జరిగిన దోపిడికి, అయుధాల ఉపయోగంలో తిరిగిదు పొందిన ఒక దొంగలముఠా కారణమని తెలుస్తున్నది. ఈముఠావారు వివిధ రాష్ట్రాలలో వ్యాపించి ఉన్నారు. లాయిడ్స్ బ్యాంకు వద్ద జరిగిన దోపిడిలో 12 లక్షల రూపాయలు దొంగిలించడం జరిగినది. టాక్సీ డ్రైవరును హత్యచేయడం కూడా జరిగినది.

ఈకేసు పరిశోధిస్తున్న అసిస్టెంట్ పోలీసు కమిషనర్ డి. కె. పెర్నెకర్ ఆదొంగల ముఠాగురించి పైవిధంగా చెప్పారు.

లాయిడ్స్‌బ్యాంకు దోపిడికి సంబంధించిన వారిలో పలువురు ప్రస్తుతం నిర్బంధంలో ఉన్నారు. మరి ఇరువురిని పట్టుకోవడానికై కొందరు బొంబాయిపోలీసు అధికారులు ఢిల్లీ ప్రాంతంలో అన్వేషణ సాగిస్తున్నారు.

అపహరింపబడిన మొత్తంలో ఇంతవరకు 6,75,000 రూపాయలు తిరిగి పోలీసులకు దొరికినవి. ఈమొత్తం అంతా నూరు రూపాయల నోట్ల రూపంగా ఉన్నది. ఇది కాక ఒక షెవర్‌లెట్ కారు, ఒక జీపు కూడా దొరికినవి.

భారత ప్రజలపట్ల ఫ్రాన్సు, నార్వేల సౌహార్ద్ర సూచన

పారిస్, మే 28: ఇండియాలోని హేమబాధితులకు ఫ్రాన్సు నార్వే ప్రజలు సహాయం చేయగోరుతున్నట్లు ఫ్రాన్సులోని భారతీయ రాయబారి సర్దార్ హర్దిత్ సింగ్ ఈవేళ యిక్కడ ప్రకటించారు.

తాను ఇటీవల ఓస్లోకు వెళ్లినప్పుడు, నార్వే పార్లమెంటు సభ్యులు, వాణిజ్య పారిశ్రామిక మండలుల ప్రతినిధులతోకూడిన ఒక కమిటీ తీరును కలుసుకొని ఇండియాలో ఆహారపరిస్థితి గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నదనీ, ఇండియాకు అత్యావసరంగా కావలసిన ప

కళాక్షేత్ర
అతితకళల కళాగారం

శ్రీమతి యస్కెమ్మేదేవి ఆంతర సుప్రసిద్ధ విద్వాంసులు. అర్హులైన యువకులకు క్రింద తరగతులు:
1. సంగీత కోవిదత (మద్రాసు యూనివర్సిటీ)
2. డిప్లమోవరకలో కళాక్షేత్ర డిప్లమా తరగతులు: సంగీతం, నాట్యము (భరతనాట్యం, కథకళి) నేర్పబడుతుంగు. వృత్తివనులు.
నాట్యములో డిప్లమో, గవర్నమెంటు తదితర అనుబంధ పాఠశాలలలో ఉద్యోగములకు తి తీ శో సమానమైనదిగా మద్రాసు విశ్వవిద్యాలయమువారిచే రిజిస్టరైనవి కలదినది.
ప్రత్యేక విశేషములు: కళా తరగతులతోపాటు దానిలో భాగముగా సామాన్యవిద్యగూడ గరపబడును.
వారికంటె వారంతకు, పిల్లలకు విడివిడిగా ప్రత్యేక హాస్టల్ యేర్పాటు
1951 జూన్ 19 వ తేదీన మ్యూజిక్ తరిగి తెరవబడును జూన్ 10 వ తేదీనుండి ప్రవేశములు తీసుకొనబడును 8 ఆకాం స్థానంలో ప్రాస్పెక్టసులు ప్రాయుడు
కళాస్థాపకులు, కళాక్షేత్ర అడయార్- మద్రాసు, 20
ఆఫీసు వేళలు: ఉ 8 గం ల నుండి 11 గం ల వరకు మ 2 నుండి 5 గం ల వరకు
'ఫోన్' 84326

కోల్‌గేట్ బేబీ పౌడర్
బిడ్డల మృదువైన చర్మమునకు ప్రశస్తమైనది

మీ బిడ్డ సుకుమార చర్మము అతి మలక్కుగా వేడికి, పేరి బిడ్డ ఏకాకు వదేప్పుడు కోల్‌గేట్ బోరేటెడ్ బేబీ పౌడర్ వారిచే బిడ్డ- ఉపశమించి పరచేదును కోల్‌గేట్ బేబీ పౌడర్ బాలమెత్తగాయుండి అధిక పరిమళము విచ్చుటగాక బిడ్డకు చల్లదనము, అతి మలమును యిచ్చును
ఈ పౌడర్ యొక్క శీతలదనమైన ప్రతి తర్లి బిడ్డకీ కూడ ఎక్కువ ప్రీతైనది.
వన్ను కొక్కచ కోల్‌గేట్ కంపెనీ వారి వస్తువు.

COLGATE BORATED BABY POWDER

పేర్లైన పల్కాంత్ర మీకు రాలా లాలం

నాణ్యతకు చిహ్నము
అరోమా
వనస్పతి
రెండు మార్లు శుద్ధిచేసిన నూనె

ఆరోగ్యము ఉపయోగించుట కలవ మీ వంట రిక్కు అన్నియు తీసుకు పైగా, ఇది పోషకరమైన దగుటచే మీ కుటుంబము కంతకును మేలుచేయును.

తయారు చేసినవారు
ఈస్టు కోస్టు ఫుడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
కార్యాలయము: గుంటూరు జిల్లా.
పోర్ట్ పెర్లింగ్ ఏజంట్లు:
లూయీడ్రేఫస్ అండ్ కంపెనీ లిమిటెడ్
94, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు

బొంబాయినుండి
గ్రేట్ బ్రిటనుకు
ఆర్గోనాట్, కాన్‌స్టెలేషన్ ద్వారా

అతి ఖండాంతరాల 51 శాతాన్నిటికీ మధ్య క్రమబద్ధమైన స్పీడ్‌బర్డ్ సర్వీసు పాకిస్థాన్ కరాచీ. గమనిక ప్రయాణానూ దూరమునిలిచుతుంది, జీవితి ఎక్కువకాలం పట్టదు. ఎక్కువ కష్టపడు కొన్ని గంటలు, లేక కొన్ని రోజులు, లేక కొన్ని వారాలలోనే మీరు ప్రయాణ కాలంలోకంటే కష్టపడ్డ ఎక్కువ, గమ్యస్థానంలో మీరు యుక్తవయస్సుగా ఎక్కువ కాలం గడపగలుగుతారు. విశ్వసనీయమైన, సత్వరమైన తులనాత్మక ప్రయాణ పాకర్యాన్ని అవధరించండి. మీరు ఉచితంగా పరిధరాలేవీ ఆహారంలో పాలియాలు కూడ చేరుతున్నవి. బి.ఓ.ఎ.సి. వారి స్పీడ్‌బర్డ్ సర్వీసులలో కనుక 32 పంక్తులకాలం అనుభవాన్ని పురస్కరించుకుని చేసిన పాకర్యాలకు జేటికి మీరు నమ్మకి ఆయిన వారి అవసరతగా చెల్లింపు కనపరం లేదు.

త్వరగా గమ్యస్థానం చేరండి! అక్కడ ఎక్కువకాలం గడపండి!

బొంబాయి నుండి	కాలం	వారానికి ప్రయాణాలు	పోషుమాత్రం ఛార్జీ	రాబపోవు ఛార్జీ
కైరోకు	15½ గం.	2	రు 1 147	రు. 2,065
రోమ్	28 గం.	2	రు. 1,574	రు. 2,834
లండన్	28½ గం	2	రు. 1 854	రు. 3,338
ఇవికాక ఆరుఖండాలకు మధ్యకూడా క్రమబద్ధమైన స్పీడ్‌బర్డ్ సర్వీసులుకలవు				

బి.ఓ.ఎ.సి. వారు నిర్ణయించిన మీ ప్రాంతపు ఏజెంటు వద్దకాని వెళ్లండి (మరియు వివరాలు తెలుసుకోండి, లేక ఆరు ఖండాలకు స్పీడ్‌బర్డ్ ద్వారా బుకింగ్స్‌కు ఆరుగు మీకత్తి అవసరంగా పొందు పర్చుకోడు) లేక, బుకింగ్స్‌కు:— బి.ఓ.ఎ.సి. & కాంటాస్ కార్యాలయాలు, కాంటాస్, సెలిఫోన్. 35881b, 36147, 36215b.

FLY-B·O·A·C-QANTAS
బి.ఓ.ఎ.సి. & కాంటాస్ ద్వారా ప్రయాణం చేయండి.

కాంటాస్ ఎంపైర్ ఏర్‌వేస్ లిమిటెడ్‌తో చేరిన బ్రిటిష్ ఓవర్‌సీస్ ఏర్‌వేస్ కార్పొరేషన్.

'మద్రాసు జిల్లా కాంగ్రెసు కొత్త ఎన్నికలు జరపాలి'
నగర ఆంధ్ర కాంగ్రెసు పంచాయతీ దారుల విజ్ఞప్తి

మదరాసు, మే 23: మదరాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెసు పంచాయతీదార్లు, సుమారు 60 మంది నిన్న రామానుజ కూటంలో శ్రీ మాదిరాజు సింగ్ గారి అధ్యక్షతను సమావేశమయి, మదరాసు జిల్లా కాంగ్రెసు సంఘానికి కొత్తగా ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర సంఘం వారిని కోరుతూ తీర్మానించారు మదరాసు ఆంధ్రుల హక్కులను న్యాయదృష్టితో గమనించి, ఆంధ్ర రాష్ట్ర స్థాపన విషయంలో వాయిదులు ఇదివరలో చేసుకొన్న నిర్ణయాలను పునరాలోచన చేయాలని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

సభకు శ్రీయుతులు ఆర్. ఎస్. కన్నయ్య పడ్లమన్నాటి దామోదర రావు, తట్టా రాఘవాచారి, వి. ఎ. గుప్త, జి. వి. రంగాచార్యులు, పి. ఎ. నారాయణ, చిరుకుంటి వరసింహం, వి. శ్రీరాములు, ఎం. సత్యనారాయణ, నీలా సత్యనారాయణ, సుమ్మాకోటి రత్నం, డా॥ కె. వి. స్వామి, పి. నాగేశ్వర రావు, ఎస్. రాఘవయ్య, కె. పట్టాభి రామయ్య, మున్నగు వారలు వచ్చారు. శ్రీ వి. వి. రామారావు గుప్తగారు వందనము లర్పించుటతో సభ ముగిసింది.

సబ్ ఇనస్పెక్టరు సస్పెన్షను

త్రాగి తెరివితప్పి ట్రాము కారులోనున్న ఒక పోలీసు సబ్ ఇనస్పెక్టరును ఆస్పత్రిలో చేర్చారు ఆయనను వెంటనే ఉద్యోగం నుండి సస్పెండు చేశారు.

తంగచేలు, ఆను పోలీసు (మౌంటు రోడు) 18 వ తేదీనుండి పనిలో హాజరు కాలేదు. యితను చయ్యారు గ్రామంలో తన భార్యకు ఒక మూలిపాయికి సంబంధం ఉందని అనుమానించి రివాల్వరులో రెండు తోటాలు అతనిపై ప్రేల్చెనని కాని అవి గురితప్పినవనీ భార్యను కత్తితో పొడిచి గాయపరచెనని అతన్ని హత్యాయత్నం నేరానికి అరెస్టు చేశారు. అతను వాడిన రివాల్వరు 1939 లో ట్రిప్లికేను పోలీసు స్టేషను నుండి దొంగిలింపబడింది.

డా॥ టి. యస్. యస్. రాజన్

మదరాసు, మే 23: ఆరోగ్యమంత్రి డా॥ టి. యస్. యస్. రాజన్ మే 28 వ తిరుచిరాపల్లి జిల్లా జూన్ 9 తేదీకి మదరాసు వస్తారు.

20 వేల రూపాయల వస్త్రాలు చోరీ

గిడ్డంగి విధిలోని 8 కెంబరు కోట్టు 22 తే. రాత్రి దొంగలుపడి యా 20,000 విలువగల వస్త్రపట్టలు దొంగిలించారు.

రతిను బజారు ఎస్. ఏ ఆర్. బుకింగు ఆఫీసునుండి సంధ్యాల కడప మున్నగు చోట్లకు దొంగతనంగా రవాణా అవుతున్న 4 తేర్లు వస్త్రాలు రూ 8000 విలువగల వి పోలీసులు 17 తే పట్టుకొనిరి.

ఏడుకొండలుండు కుమరప్ప ముదలి విధులలో ఒక యిల్లు సోదాచేసి, పోలీసులు రూ 10000 విలువగల దొంగసరకు వస్త్రాలను జప్తు చేసిరి.

దుకాణముల చట్టం

మదరాసు, మే 23: నూడూరు పాపట్లనునిసిపాలిటీలకు పాలులు, దుకాణముల చట్టమును వర్తింప జేయుచు ప్రభుత్వమువారు వుత్తర్వు చేశారు. ఈ ఉత్తరువు గెజెటులో ప్రకటించిన వారినుండి ఈ చట్టముపై మునిసిపాలిటీలలో అమల్లోనికి వస్తుంది.

సింహళం భారతదేశం మధ్య రాకపోకలు
దొంగ ప్రయాణాలు అరికట్టడానికి కట్టు దిట్టాలు

మద్రాస్, మే 23: ఇండియా ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నిన్న, నేడు సెక్రటేరియట్‌లో సమావేశమై ఇండియా సింహళీయుల మధ్య దొంగ ప్రయాణమును అరికట్టుటకు తీసుకొనవలసిన చర్యలు గురించి ఇండియా ప్రభుత్వమునకు కొన్ని సూచనలు చేశారు.

రామనాడ్, తిరునెల్వేలి, తంజావూరు, జిల్లాలలో కాపలాను ఎక్కువచేయవలెనని యు, సముద్రమార్గ కాపలాకుగాను శీఘ్రగమన పడవలను సమకూర్చవలెనని వారికాఖాళాను కోరవలెనని సూచించారు.

కస్టమ్సు శాఖవారికి 2 మోటారు బోట్లను సమకూర్చవలెనని యు, దొంగ ప్రయాణీకులను పట్టుకొనుటలో హుషారుగ పనిచేయు కస్టమ్సు ఉద్యోగులకు బహుమతులివ్వవలెనని హార్బరు పడవల నియమములను తిరు విధముగ మార్చవలెనని కూడ శిఫార్సు చేసిరి.

ఇదిగాక రేటన్నులు అంతకు మించిన బరువు ప్రయాణముగల పడవలు రిజిస్టర్ కావాలని కూడ సూచించారు.

ఈ సూచనలను ఇండియా ప్రభుత్వమువారు పరిశీలించి అంత్య నిర్ణయము చేయుటకు ముందు మద్రాస్ ప్రభుత్వమువారిని సంప్రదించెదరని తెలుస్తోంది.

గౌ॥ సీతారామరెడ్డిగారు

మద్రాస్ ప్రభుత్వం రెవిన్యూ శాఖా మంత్రులు కోలహార్వి సీతా రామరెడ్డిగారు తమ 81 వ బయలుదేరి జనీవాలో 88 వ అంతర్జాతీయ కార్మిక సభకు హాజరగుటకు వెళ్లెదరు. రేపు వారాలు అనంతరం తిరిగి వచ్చెదరు.

లెవీపద్ధతిని ధాన్య సేకరణ
ప్రభుత్వ ఉత్తరువు

మదరాసు, మే 28. మదరాసు ఆహార ధాన్యాల (లెవీ ప్రొక్యూర్‌మెంటు) ఉత్తరువును మే 18వ అసాధారణ గెజెట్ ద్వారా ప్రభుత్వంవారు ప్రకటించారు.

ఈ ఉత్తర్వు ప్రకారం 1860 ఫసీలో (1950 జూలయినుండి 1951 జూన్ వరకు) ధాన్యం పండించే రయితు, భూస్వామి లేక కౌలుదారు తనవద్దవున్న అదనపు ధాన్యాన్ని జిల్లా కలక్టరు నియమించిన ఏజెంటుకి విక్రయించాలి. కాని ఇంకెవ్వరికి విక్రయించరాదు.

అవసరంగానున్న సరకు ఎంతో, జిల్లా కలక్టరు లేక అతను నియమించిన ఉద్యోగి తుదిగనక తెలిపిన రేట్ల ప్రకారం నిర్ణయించును. కొన్ని ప్రత్యేక సందర్భములందు రేటు మార్చుటకు అతనికి అధికారం ఉన్నది.

సరకు గ్రామంలోగాని, ఏజెంటు గిడ్డంగులందుగాని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు దాఖలు చేయాలి.

సూచించిన తేదీనాటికి సరకు దాఖలు చేయకున్నచో, రివిన్యూ ఇన్‌స్పెక్టరు లేక ఫిర్కా సప్లయి ఆఫీసరు హోదాకు తక్కువ కాని రివిన్యూ ఉద్యోగులుగాని, అసిస్టెంటు క్రమనింగు ఆఫీసరుకి తక్కువకాని రేషనింగు ఉద్యోగులుగాని సరకు జప్తుచేసి ఏజెంటుకి ఇవ్వవచ్చును. ఏజెంటు ఆ సరుకుకు నిర్ణీత ధరకు తక్కువగనే ఇస్తాడు. అట్లా సరుకు యివ్వనివారికి జిల్లాకలక్టరు, నిలువకు మూడు రెట్లవరకు జరిమానా విధించి నేరం రద్దు చేయవచ్చును. జరిమానా యివ్వనిచో శిక్షార్హుడగును.

ఈ ఉత్తరువు నుల్లంఘించినవారికి కోర్టువారు శిక్ష విధించుటేగాక, సరకు దాచియుంచబడిన బండ్లుగాని, బస్తాలుగాని గిన్నెలుగాని, ఎడ్లుగాని ఏవైనను ప్రభుత్వానికి భుక్తపరుచవచ్చును.

ఈ ఉత్తరువు ఆంధ్రదేశంలో శ్రీకాకుళం జిల్లాకును, అరవజిల్లాలలో కొన్ని ఆయకట్టు ప్రాంతాలకు వర్తించును.

శ్రీకాకుళం జిల్లాలో ధాన్యం, బియ్యం పండించుచోట్ల 10 ఎకరాలలోపు వారివద్ద ఎకరానికి 2 ఇంపీరియలు మణుగుల బస్తా ఒకటి, 20 ఎకరాలలోపు వారివద్ద 3 బస్తాలు అదనంగా సరకుగా నిర్మాయింపబడును.

తెలివితక్కువ దొంగ

మద్రాసు, మే 28: నిన్న రాత్రి రామను అనువాడు తమ పేటలో ఒక 6 పంగల బాలుని వ్యాపరపాడి పెరుగువద్దకు తీసుకెళ్లి, కిరణు క్లేశంలో గీసి చెదరించి, వాని దండి మొలత్రాడు దొంగిలించి పారిపోయాడు. బాలునితోరకు చేరీలోని పెద్దలంతా పదుకుతూ పోగా, రాముడు కూడా వారితో చేరి పదుకటం ప్రారంభించాడు. బాలుడు అతన్ని గుర్తించి, "వాడేదొంగ" అని చూపించాడు. రాముడు ఇంటియాదులో ప్లేడు, దండిమొలత్రాడు దొరికింది. పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

ఎగ్మూరులో వేదపాఠశాల

ఎగ్మూరులోని శ్రీ వేదపథవారు ఏర్పాటు చేసిన పాఠశాల నిలయములో ప్రతి రోజూ ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట పిల్లలకు, పెద్దలకు ఉచితంగా సంధ్యావందన సూర్యనమస్కారములు, విష్ణుసహస్రనామాలు రుద్రం మొదలైన వేదపాఠాలు చెప్పుతున్నారు. చేరదలచినవారు ఎం ఆర్ వి. కాశ్రీగారిని (కార్యదర్శి 41 పైకోడు వీధి) కలుసుకోవచ్చు.

విశాఖ పురపాలక సంఘాధ్యక్షుడు
ఎ. వి. భానూజీరావుగారి ఎన్నిక

విశాఖపట్టణం, మే 28: నిన్న సాయంకాలం జరిగిన ప్రత్యేక సమావేశంలో, యీ పురపాలక సంఘ సభ్యులు, ఎ. వి. భానూజీరావుగారిని, పురపాలక సంఘ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ అధ్యక్షుల పదవికి రెస్నేటి విశ్వనాథంగారు రాజీనామా యివ్వవలసిరి, యీ ఎన్నిక జరుప వలసి వచ్చింది. నిన్నటి సమావేశంలో భానూజీరావుగారి పేరును విశ్వనాథంగారే ప్రతిపాదించారు. తియ్యల రామకోర్మగారు బలపర్చారు. భానూజీరావుగారు, యిదివరలో రెండు పర్యాయములు అనగా 1981-84, 84-88 సం॥ రాలలో పురపాలక సంఘ అధ్యక్షులుగా వ్యవహరించారు. 1928 నుండి 88 వరకూ 15 సం॥ రాలు మద్రాసు లెజిస్లేటివ్ సభ్యులుగా గూడా అన్నారు. (స్వ. వి.)

బందరులో మిల్లుబట్ట స్వాధీనం
కూరళ్ల బ్రహ్మయ్య అండ్ సన్స్ యజమాని అరెస్టు

మచిలీపట్నం, మే 23: పరిమితికిమించి అధికంగా మిల్లుబట్ట నిల్వ ఉంచుకొన్నారన్న నేరము సందర్భంలో కూరళ్ళ బ్రహ్మయ్య అండ్ సన్స్ ప్రొప్రయిటరీ కూరళ్ల పుల్లయ్యగారిని, మాటూరు వారాయణమూర్తి అనే చిల్లర వర్తకుని రాబర్ట్సన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ పి. కృష్ణమూర్తిగారు నిన్న అరెస్టు చేశారు. అరెస్టయిన యీ ఉభయులు, జామీనుపై విడుదలైనారు. చార్జిషీటు దాఖలు కావలసున్నట్లు తెలుస్తున్నది. ఈ సబ్ ఇన్‌స్పెక్టర్ గారు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామసోదర రావుగారు ఈ 15 వ తేదీన కూరళ్ల బ్రహ్మయ్య అండ్ సన్స్‌లో 2544 గజములు మిల్లుగుడ్డ స్వాధీన పరచుకొన్నట్లు యీ 17 వ తేదీ పత్రికలో నే ప్రకటింప బడినది. (స్వ. వి.)

తెనాలిలో టిక్కెట్టులేని ప్రయాణీకుల అరెస్టులు
రు 1280 ల జుల్మానా వసూలు

తెనాలి, మే 22 అసిస్టెంటు టిక్కెట్టు ఇన్‌స్పెక్టరు పి. రామమూర్తి, వారి సిబ్బంది సహాయముతో టిక్కెట్టులేక ప్రయాణము చేసినవారిని పట్టుకొని అరెస్టు చేశారు. రైల్వే మేజిస్ట్రేటు గారు వారిపై జుల్మానాలు విధించి, మొత్తం రు. 1280/-లు వసూలు చేశారు. (స్వ. వి.)

దొంగ బజారులో ధాన్యంఅమ్మిన నేరానికి ఇద్దరి అరెస్టు

తెనాలి, మే 22: ధాన్యం దొంగ బజారులో విక్రయించిన నేరాలకుగాను చుండూరు, మోదుకూరు గ్రామాలకు చెందిన ఇద్దరిని స్థానిక దొంగ వ్యాపార నిరోధకశాఖ డిప్యూటీకి తహశీల్దారు పి. లక్ష్మయ్యనాయుడు గారు అరెస్టు చేశారు. (స్వ. వి.)

కలెక్టరు లేక అతను నియమించిన ఉద్యోగి తుదిగనక తెలిపిన రేట్ల ప్రకారం నిర్ణయించును. కొన్ని ప్రత్యేక సందర్భములందు రేటు మార్చుటకు అతనికి అధికారం ఉన్నది.

సరకు గ్రామంలోగాని, ఏజెంటు గిడ్డంగులందుగాని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు దాఖలు చేయాలి.

సూచించిన తేదీనాటికి సరకు దాఖలు చేయకున్నచో, రివిన్యూ ఇన్‌స్పెక్టరు లేక ఫిర్కా సప్లయి ఆఫీసరు హోదాకు తక్కువ కాని రివిన్యూ ఉద్యోగులుగాని, అసిస్టెంటు క్రమనింగు ఆఫీసరుకి తక్కువకాని రేషనింగు ఉద్యోగులుగాని సరకు జప్తుచేసి ఏజెంటుకి ఇవ్వవచ్చు. ఏజెంటు ఆ సరుకుకు నిర్ణీత ధరకు తక్కువగనే ఇస్తాడు. అట్లా సరుకు యివ్వనివారికి జిల్లాకలక్టరు, నిలువకు మూడు రెట్లవరకు జరిమానా విధించి నేరం రద్దు చేయవచ్చును. జరిమానా యివ్వనిచో శిక్షార్హుడగును.

ఈ ఉత్తరువు నుల్లంఘించినవారికి కోర్టువారు శిక్ష విధించుటేగాక, సరకు దాచియుంచబడిన బండ్లుగాని, బస్తాలుగాని గిన్నెలుగాని, ఎడ్లుగాని ఏవైనను ప్రభుత్వానికి భుక్తపరుచవచ్చును.

ఈ ఉత్తరువు ఆంధ్రదేశంలో శ్రీకాకుళం జిల్లాకును, అరవజిల్లాలలో కొన్ని ఆయకట్టు ప్రాంతాలకు వర్తించును.

శ్రీకాకుళం జిల్లాలో ధాన్యం, బియ్యం పండించుచోట్ల 10 ఎకరాలలోపు వారివద్ద ఎకరానికి 2 ఇంపీరియలు మణుగుల బస్తా ఒకటి, 20 ఎకరాలలోపు వారివద్ద 3 బస్తాలు అదనంగా సరకుగా నిర్మాయింపబడును.

తెలివితక్కువ దొంగ

మద్రాసు, మే 28: నిన్న రాత్రి రామను అనువాడు తమ పేటలో ఒక 6 పంగల బాలుని వ్యాపరపాడి పెరుగువద్దకు తీసుకెళ్లి, కిరణు క్లేశంలో గీసి చెదరించి, వాని దండి మొలత్రాడు దొంగిలించి పారిపోయాడు. బాలునితోరకు చేరీలోని పెద్దలంతా పదుకుతూ పోగా, రాముడు కూడా వారితో చేరి పదుకటం ప్రారంభించాడు. బాలుడు అతన్ని గుర్తించి, "వాడేదొంగ" అని చూపించాడు. రాముడు ఇంటియాదులో ప్లేడు, దండిమొలత్రాడు దొరికింది. పోలీసులు అతన్ని అరెస్టు చేశారు.

ఎగ్మూరులో వేదపాఠశాల

ఎగ్మూరులోని శ్రీ వేదపథవారు ఏర్పాటు చేసిన పాఠశాల నిలయములో ప్రతి రోజూ ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట పిల్లలకు, పెద్దలకు ఉచితంగా సంధ్యావందన సూర్యనమస్కారములు, విష్ణుసహస్రనామాలు రుద్రం మొదలైన వేదపాఠాలు చెప్పుతున్నారు. చేరదలచినవారు ఎం ఆర్ వి. కాశ్రీగారిని (కార్యదర్శి 41 పైకోడు వీధి) కలుసుకోవచ్చు.

రేడియో
మే 26 శనివారం

మద్రాసు కేంద్రం

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) తరువాత 7-30 మద్రాసు (ఎ) వరకు 8 ఆంగ్లమున వా॥

మ॥ 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 6 నవరాత్రి విశేషాలు పరిశీలక వర్తకులు తమ్మ అమ్మ మగని అతని ఎడుగడు క్రమంగమ కనుక్రి వరంమ్మమ్మ మువ్విపాలు జానపద గీతమను సుందరమ్మ కూడుకు. అలుగూ రూపకము రచన మువిమాతశ్యం పరసింహారావు పరిశీలకం

సా॥ 5-30 ఉప్పుంపాటి లక్ష్మీనారాయణ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు. వాతావరణము 6-20 ఉతయ మహరాజపరి శ్రీకర ఉత్తరాలు జవాబులు 6-30 గ్రామస్థుల కార్యక్రమము మద్రాసు (బి) వరకు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము మద్రాసు (బి) వరకు 7-30 శ్రీవిద్యేశ్వర హరికథ రచన పోడూరి భాగరాజా 7-45 చిత్రవాణి (బి) జీవితం, శ్రీ అమ్మమ్మ కథ. అందాక బిరిబహన్ 8 కె వి రెడ్డి వయోలిన్ 8-20 ఉప్పుంపాటి లక్ష్మీనారాయణ 8-40 కె వి. రెడ్డి వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 కాపాలి వెంకట సుబ్బరాయశర్మ వీణ 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-15 తమిళమున వా॥ 7-30 మదిరికొండా ఎస్. కృష్ణమూర్తి 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మహిళామండలి 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 ఎల్ వి సంగీతము (బి) పి ఎస్ గోవిందరాజ పి కానుమతి విర్మల 2 తమిళమున వా॥ 2-10 మద్రాసు (బి) వరకు 2-15 కె వి. వంజంతి యోగ్య 2-45 గానమంజరి (బి) 4 మద్రాసు (బి) వరకు

సా॥ 5-30 ఎ కాంతారావు వీణ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము, వాతావ్య వా॥ (ఆంగ్లమున) 6-30 ఇందిరా పార్థసారథి 7 తెలుగువారి (బి) రాజామిత్రము, మంత్రకుమారి, కథంగ, వసా 7-15 తమిళమున వా॥ 7-30 తమిళమున ప్రవంగము 7-45 మదిరి మద్రాణ్యయ్యర్ ఆర్. కె పెంకటావళ్ళి వయోలిన్ కోయంబత్తూర్ ఎల్ రామస్వామి మృదంగం టి ఎస్ విశ్వాద్రిఅయ్యర్ మృదం 9 ఆంగ్లమున వా॥ 9-15 అబల సమక కె ఎస్ రంగారావు 9-30 మద్రాసు (బి) వరకు 10 పాశ్చాత్య సంగీతము (బి) 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) 7-30 బాలానందం విద్యార్థుల వ్యాసకి కాపేశ్వరి రారం డోయ్ పాట ఆశ్చర్యయ్య కథలు నాటక మీ అబదాలు పాలబా అనగనగానొక రాలువింక 8 మద్రాసు (ఎ) వరకు.

మ॥ 1 గీతమాలిక (బి) 1-30 మద్రాసు (ఎ) వరకు ఎల్ వి సంగీతము (బి) పెకంమణి కె ఆర్ రామస్వామి ప్రేమంక 1-50 తెలుగున వా॥ 2 వేణువు నిలయ విద్యాలయము 2-15 పిల్లల కార్యక్రమము (తమిళమున) 4 పిల్లలకు విద్యార్థుల అంతర్ హౌండెర్ 4-30 పాశ్చాత్య సంగీతము (బి).

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరకు 6-30 పాయం సంగీతము (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము వయోజనవిద్య మవరేళలలో విద్యార్థుల పరిస్థితి ప్రవంగము ఉత్తమా ఇల్లాలినోయి యొంకిపాట బిశేషాలేమిటి? ప్రకటనలు దరువు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము ఏవిమా సంగీతము (బి) వల్లాటియుద్దం, బాలాజీ, అవిరాజా, అనిరాజామర్ 7-30 భరతకాల్యము బాల్యరీతులు ప్రవంగము పి జగన్నాథరావు 7-45 మద్రాసు (ఎ) వరకు 9-30 అంతేలు మంగళ (బి) 9-45 ఎస్ రామారావు ఎ బి ఆర్ ఆర్కెస్ట్రా నవా 10 పాశ్చాత్య సంగీతము (బి) పెకం సరస్వతి దూరామణి కె కె పట్టమ్మాళ్ టి ఆయమ్మాళ్ 10-30 ముగింపు

హైదరాబాదు

ఉ॥ తెలుగున వా॥ 7-15 వేద కార్యక్రమము కమీక (హిందీలో) 7-30 చెల్లం రక్షక 7-40 ఎస్. యు మ్మతి 8 ఆంగ్లమున వా॥ 8-15 మ్యూజ్ మదుమాదన జాచే 8-30 జాదగిరి కరన్ కమంతలా మంతర్ 8-45 మహబూబ్ అలీఖాన్ 9 ఉర్దూలో వా॥.

మ॥ 12-30 గీత వంపార్ 12-50 మహారాష్ట్రమున వా॥ 1 పాటలు (బి) 1-10 కథంగము (బి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 స్తుతిమాలిక (బి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5-30 కన్నడమున కార్యక్రమము 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 ఎ. ఎస్ గోపాల 6-45 గ్రామసీమ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 ప్రత్యేక కార్యక్రమము (మ్యూజియం బి) 8-35 మ్యూజ్ మదుమాదనాచే 9-50 గీత అబ్దుల్ వహాబ్ 10 పాశ్చాత్య సంగీతము కమంతలా మంతర్ 10-15 ముగింపు

మదరాసు ధరలు

మదరాసు, మే 24.

బంగారు-వెండి వేద మధ్యాహ్నం 1 గంటకు నవరత్న 1-8 పెద్దఉపకొమ్ము చేప్పులాట్టుతోనూ రు 80 5 0 పెద్దా బంగారు తులం 117 4.0 చూపు బంగారు 115 12 0 పీతవెండి తులం 180-8 (కిలో) 204 8-0 వెండి తులం 1-8 2.1-0

ఆ మూడు రం

500 పొగాకు గం బాదువ ఒకటికి

"తిరువత్తూర్"	రు.	535.0.0
కర్నూలావుపేట	రు.	550 0.0

పండ దార

ఇంపోర్టెడ్	రు	99.5-9

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్) మార్కెటు ధరలు

(సప్లయిదారుగనుబ్బాబయ్యగారి వెంకటేశం)

హైదరాబాదు, మే 24 బంగారం తులం 1 కి 107 " వెండి 100 తు 238-239.0-0

పల్లా ఒకటికి పసుపు 99 103 పెసలు 65-66 కందులు 55 57 మినుములు 90-6 0 అంకలు 64-65 శనగలు 51 52 , కరదివన్నె 74 75 కంది పప్పు 70 0-0-72: పెసర పప్పు 83 8-0 మినప పప్పు 122-125 శనగపిసరపప్పు 128-129 అరుదాలు 118-8 0; చింతకుంకు 38.42: మిర్చి 200-230 తమలపాకు 75.0-0 రసియాలు 16 తేల్ల తులాగు 37-0 0 ఆవాలు 17.4-0 - 18 8.0: ఉల్లిగడ్డ పల్లా 1 కి 14.15 8 0.

గొంతు పుండా?
పుండ్కరించుటకు
ఆస్ప్రో
12 బిళ్లలు 3 పర్సులు
10 పర్సాలకు సరిపోతుంది
162-T6

(మహాలవ్యాధి) పూర్తి వివరణ కలదు!! ముక్కుమూరులు, ఉద్యోగస్తులలో పేరొందినది, గంటలలో గుణం "మూలాలారి" 100 పేప్పుల్సు పెట్టెకు 10/- బి పోస్టు అదనపు ఖరీదు. విడిగా పంపబడదు లభిస్తా మెడికల్ స్టోర్సు, రాజమండ్రి.

పై చెప్పబడిన వ్యాధి యేమ్మ సంవత్సరములు మంచియున్నను, యెంత పోరా తుప్పు పేరించి యున్నను ఏ వయస్సులోయున్నను గ్యారంటీగా బాగుచేయబడును

పి. సుబ్రహ్మణ్యం,
పరిణామశూలంకు స్పెషలిస్టు,
177 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు 1.

జే యింజనీరింగ్ వర్క్సు లిమిటెడ్
పోస్టు బాక్సు రియా, కలకత్తా.

ఏజంట్లు అలయిడ్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్.
120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

గనోక్వెల్
అన్నిరకాల గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
మద్రాసు.

హెడ్డాఫీసులోను, మద్రా

ఈ స్టిల్స్ ఇవ్వాలి ఉన్నాయి:- ★ గోపాలకృష్ణా పిక్చర్స్ విజయవాడ (ఆంధ్రా) ★ శేషగిరి పిక్చర్స్ గుంటకల్లు (పీడెద, చిత్తూరు) ★ జగన్ పిక్చర్స్, సికింద్రాబాద్ (హైదరాబాద్) ★ అప్పూర్ పిక్చర్స్ బెంగుళూరు (మైసూరు) ★ శ్రీనివాస పిక్చర్స్, సలేం (తమిళనాడు).

మిగత వివరములకు విజయలక్ష్మి ప్రొడక్షన్స్, మద్రాసు - 17.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7 Thambu Chetty St, Madras